క్లుప్తంగా

నీటి ఎద్దడి రాకుండా చర్యలు

• ఈఓపీఆర్డీ ప్రసాద్

మనుబోలు : గ్రామాల్లో ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఈఓపీఆర్డీ జీవీఎల్ఎన్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మోహిసినా సుల్తానా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం 11 గంటలు దాటితే ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. ఓఆర్ఎస్, గ్లూకోజ్ తరచూ తీసుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో పలువురు అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీ సభ్యులు రాజేశ్వరమ్మ, వెంకటసుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈలు కార్తీక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఏఓ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 15 కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన తాటిపర్తిపాళెం గ్రామస్తులతో కాకాణి

వెంకటాచలం : మండలంలోని తాటిపర్తిపాళెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎస్.నరేష్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి తాటిపర్తిపాళెం గ్రామంలో పర్యటించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసి వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా కాకాణి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి వైఎస్సార్‌సీపీలోకి వచ్చినట్లు వారు తెలిపారు.

సాయినాథునికి విశేష పూజలు

పొదలకూరు : పట్టణంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో అర్చకులు గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అష్టోత్తర, సహస్రనామ పూజలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాశ్వత ఉభయకర్తల గోత్ర నామాలతో పూజలు, సాయంత్రం భజన, రాత్రి పల్లకిసేవ గావించారు. శేజ్‌హారతితో పూజా కార్యక్రమాలు ముగిశాయి.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



గుర్రపుబండిపై ప్రచారం చేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

• రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం : ఐదేళ్లలో అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోరారు. మండలంలోని చెముడుగుంట, బురాన్‌పూర్ గ్రామాల్లో మంత్రి కాకాణి గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి కాలనీలో మహిళలు మంత్రి కాకాణికి పూలు, కర్పూర హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీ ఇంట్లో మేలు జరిగిందని నమ్మితేనే నాకు ఓటు వేయండని కోరుతున్న నాయకుడు దేశ చరిత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని కొనియాడారు. ప్రజలు కోరుకున్న విధంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉండటంతో ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ప్రజలు సంతోషంగా ఉండేలా ఎప్పుడూ పరిపాలన చేసిన దాఖలాల్లేవన్నారు. మోసపూరిత మాటలతో అధికారంలోకి రావడం, ఆ తరువాత హామీల ఊసే లేకుండా పరిపాలన చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ఆచరణ సాధ్యమైన హామీలు మాత్రమే పొందుపరిచారని, చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో మరోసారి ప్రజలను మోసం చేసేలా ఉందని పేర్కొన్నారు. సర్వేపల్లి అభివృద్ధి గురించి సోమిరెడ్డి ఏనాడైనా పట్టించుకున్నాడా అనే విషయం ప్రజలు ఆలోచన చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రైతులు పండించిన పంటకు మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమంతో పాటు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపడంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. చెముడుగుంట, బురాన్‌పూర్ గ్రామ పంచాయతీల్లో సీసీరోడ్లు, సైడు కాలువలు నిర్మించినట్లు తెలిపారు. ప్రజలు కోరిన ప్రతి పనిని పరిష్కరించేందుకు కృషి చేశానని తెలియజేశారు.

20 కుటుంబాల చేరిక

చెముడుగుంట పంచాయతీలో 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన మంత్రి కాకాణి సమక్షంలో వీరు పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాచాల రవికుమార్ యాదవ్, కప్పిర సూరి యాదవ్, కుంచె రమేష్, ఎ.మనోహర్, సుందరరామిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెముడుగుంటలో వైఎస్సార్‌సీపీలో చేరిన కుటుంబాలు

పేదల పక్షపాతి సీఎం జగన్



జగదేవిపేటలో ఎమ్మెల్యే ప్రసన్నకు హారతులు పడుతున్న మహిళలు

• కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పల్లిపాడు, నిడిముసలి, ముదివర్తిపాళెం, జగదేవిపేట, లేబూరు, పున్నూరు గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్నానది పొర్లుకట్టకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కృషి చేస్తానని, దీనివల్ల పల్లిపాడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి పేదలంటే పడదని తెలిపారు. ప్రతిపక్ష నేతల ప్రలోభాలకు లొంగవద్దని, వారు ఎన్నికల తరువాత ప్రజలకు కనపడరని తెలిపారు. ఐదేళ్లు పేదలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీకి ప్రజలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వేమిరెడ్డి దంపతులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు కూకటి వెంకట కృష్ణారెడ్డి, తాటిపర్తి వెంకటరమణారెడ్డి, మన్నంగి కుమార్‌రెడ్డి, సదాశివారెడ్డి, కృష్ణమనాయుడు, కృష్ణప్రసాద్, కృష్ణయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రచారానికి తరలివచ్చిన ప్రజలు

ల్యాండ్ టైట్లింగ్‌ను ప్రతిపాదించింది బీజేపీనే

• భూ సమస్యలకు పరిష్కారం చూపింది సీఎం జగన్
• డీసీఎమ్మెస్ ఛైర్మన్ చలపతిరావు

కొడవలూరు: ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ప్రతిపాదించింది మీ కూటమి పార్టీ బీజేపీయేనని, ఇది చంద్రబాబు గుర్తించాలని డీసీఎమ్మెస్ ఛైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని నార్తురాజుపాళెం వీసీఆర్ అతిథి గృహ ప్రాంగణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ప్రతిపాదించగా, రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర ప్రతినిధి పురంధేశ్వరి ఇటీవల స్పష్టం చేశారని గుర్తుచేశారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ఇప్పటి వరకు కేంద్రం కూడా అమలు చేయలేదని, కేవలం ప్రతిపాదన స్థాయిలోనే ఉందని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసినట్లు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వందేళ్ల నాటి వివాదాస్పద సర్వేకు స్వస్తి చెప్పి చారిత్రక రీసర్వేకు శ్రీకారం చుట్టి రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. దీంతో రైతులంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ, సచివాలయాల మండల కన్వీనర్‌లు గంధం వెంకటశేషయ్య, కొండా శ్రీనివాసులురెడ్డి, విజయా డెయిరీ డైరెక్టర్ ఐ.సునీల్‌రెడ్డి, ఎంపీటీసీ పి.అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎం.రంగారెడ్డి, ఎస్.శ్రీనివాసులు, ఎం.రమేష్, నాయకులు ఎ.మోహనకృష్ణ, ఎస్.మాణిక్యరావు, ఆర్.రాజేష్‌రెడ్డి, ఎస్.రమేష్, వి.వెంకటేశ్వర్లు, అక్కుల్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చలపతిరావు

కామాక్షితాయి సేవలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: కేంద్ర ఎన్నికల అధికారి శ్రీరాంకుమార్‌గౌతమ్ గురువారం జొన్నవాడలోని మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను ఆలయ సిబ్బంది అతిథికి అందజేశారు. కార్యక్రమంలో ఈఓ గిరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తీర్థప్రసాదాలు అందుకుంటున్న శ్రీరాంకుమార్ గౌతమ్

ప్రశాంతికి గ్రూపు తిప్పలు

• ఎన్నికలు సమీపిస్తున్నా.. కలవని వర్గాలు
• దామరమడుగులో బయటపడిన టీడీపీ కుమ్ములాట
• ప్రచారాన్నే రద్దు చేసుకున్న పరిస్థితి



కోవూరు : టీడీపీ కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి.. ఆ పార్టీలోని గ్రూపు రాజకీయాలతో సతమతమవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో చేతులెత్తేశారు. మరోవైపు పార్టీ కేడర్ డబ్బు.. డబ్బు అంటూ వేమిరెడ్డి దంపతులను పీల్చి పిప్పి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష ఎన్నికల అనుభవం లేని వేమిరెడ్డి దంపతులకు ప్రస్తుతం ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

ఊరూరా గ్రూపుల ఆధిపత్యం

కోవూరు టీడీపీలో మొన్నటి వరకు ఒకే వర్గం ఉండేది. తాజాగా చోటు చేసుకున్న పరిణామాల్లో ఊరూరా గ్రూపులు తయారయ్యాయి. కోవూరులో పోలంరెడ్డి వర్గం ఉండగా, చేజర్ల, పెళ్లకూరు వర్గాలు మరో రెండు ఉండేవి. తాజాగా లెక్కలేనన్ని గ్రూపులు పుట్టుకొచ్చాయి. నియోజకవర్గ స్థాయిలో ఊరూరా పోలంరెడ్డి వర్గం ఉండగా, కొత్తగా మండలాల్లో లోకల్ లీడర్ల వర్గాలు వచ్చాయి. దీంతో ప్రతి మండలంలో ఆధిపత్య పోరు అధికమైంది.

దామరమడుగులో మూడు గ్రూపుల బాహాబాహీ

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో తాజాగా టీడీపీలో మూడు గ్రూపులు బాహాబాహీకి తలపడడం చూసి జనం ఛీదరించుకున్నారు. ఏకంగా ఆ ఊరులో నిర్వహించాల్సిన ఎన్నికల ప్రచారాన్నే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రద్దు చేసుకున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దామరమడుగులో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి మూడు గ్రూపులు ఉండగా వారి మధ్య ఆధిపత్య పోరు తారస్థాయిలో ఉంది. ఈ క్రమంలో ఈనెల 3న ప్రశాంతిరెడ్డి దామరమడుగులో ఎన్నికల ప్రచారం చేపట్టడానికి నిధులు అవసరమని ఒక వర్గం వేమిరెడ్డి వద్ద డబ్బులు తెచ్చుకుంది. అయితే ఈ విషయం తెలిసిన మరో వర్గం వేమిరెడ్డి వద్ద పంచాయితీ పెట్టి ప్రచారాన్ని ఒక రోజు ముందుకు రెండో తేదీ నిర్వహించాలంటూ పట్టుబట్టింది. ఈ వ్యవహారంపై రెండు వర్గాలను సమన్వయం చేయలేక.. మూడు వర్గాల వారు మాట్లాడుకుని రావాలని చెప్పారు. దీంతో మంగళవారం ఈ మూడు వర్గాలు సమావేశమై చర్చ మొదలు పెట్టారు. మాకు తెలియకుండా మీరెవరు డబ్బులు తీసుకోవడానికి, మీటింగ్‌లు పెట్టకూడదంటూ ఓ వర్గం అభ్యంతరం లేవనెత్తింది. మీరెవరు మమ్మల్ని అడిగేందుకు అంటూ మరో వర్గం రెట్టించింది. మీ ఇద్దరు మీ ఇష్టప్రకారం చేస్తుంటే.. మధ్యలో మేం వెధవలమా? అంటూ మూడో వర్గం రెచ్చిపోయింది. దీంతో మూడు వర్గాల మధ్య మాటల తూటాలు పేలాయి. ఇది చినికిచినికి గాలివానగా మారడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఒకరిపై ఒకరు కుర్చీలు విసిరేసుకుంటూ ఘర్షణ పడ్డారు. పరిస్థితి చేయి దాటిపోతుండడంతో కొందరు సర్దుబాటు చేసి అక్కడి నుంచి పంపించి వేయడంతో సర్దుమణిగింది. ఈ పరిణామాలతో ఏకంగా వేమిరెడ్డి దంపతులు ప్రచారాన్నే రద్దు చేసుకున్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి



కోవూరు : వృద్ధురాలితో మాట్లాడుతున్న నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి

పొదలకూరు : ఓటర్లు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత కోరారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డులో పూజిత గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి మెయిన్‌రోడ్డుపై సిమెంటురోడ్డు వేయించినట్లు తెలిపారు. ప్రతినిత్యం తాగునీటిని అందించేలా కండలేరు నుంచి ప్రత్యేక పైపులైన్ నిర్మాణం తుదిదశకు చేరుకున్నట్లు తెలిపారు. పూజిత వెంట సొసైటీ ఛైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ సోమా అరుణ, వాకాటి ద్వారకానాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు జి.లక్ష్మీకల్యాణి, జి.శ్రీనివాసులు, సర్పంచ్ చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, నాయకులు ఎం.శేఖర్‌బాబు, ఎం.శివశంకర్, అంజాద్, జి.వేణుగోపాల్‌రెడ్డి, ఆదూరు వెంకటసుబ్బయ్య, ఆకులూరు హేమంత్, దామిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో..

మండలంలోని మొగళ్లూరు, సూరాయపాళెం, నల్లపాళెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓట్లు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మొగళ్లూరు సర్పంచ్ ఆకుల లక్ష్మి, ఎంపీటీసీ విజయలక్ష్మి, నాయకులు పెంచలనారాయణరెడ్డి, రెడ్డిచర్ల అంకిరెడ్డి, యనమల శ్రీనివాసులురెడ్డి, ఆకుల గంగిరెడ్డి, గంగవరపు శివారెడ్డి, సూరాయపాళెం నాయకులు ఎం.మల్లారెడ్డి, రఘురామిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, కాలేషా, హజరత్, విజయకుమార్, నల్లపాళెంలో నంది శ్రీనివాసులురెడ్డి, పార్లపల్లి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో అండగా నిలవాలి

మనుబోలు : ఐదేళ్ల పాటు పేదలకు అండగా నిలిచిన ప్రభుత్వానికి ఇప్పుడు ఓటు ద్వారా అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. మనుబోలు కోదండరామపురంలో వైఎస్సార్‌సీపీ నేతలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, అనమాల ప్రభాకర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, ఏలూరు భాస్కర్‌రెడ్డి, ఎస్డీ రఫీ, చలగల దయాకర్, చల్లా నవకోటి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, కోసూరు కోటేశ్వరగౌడ్, పార్థు, గిరి తదితరులు పాల్గొన్నారు.

మద్దతు తెలపండి

కోవూరు : పేదలకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు ఓటుతో మద్దతు తెలపాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తనయుడు రజత్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని పాటూరులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కాగా మండలంలోని మోడెగుంటలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.



పొదలకూరు : బస్టాండ్ సెంటర్‌లో చిరువ్యాపారికి కరపత్రం అందజేస్తున్న పూజిత

మండల కేంద్రంలో..

విడవలూరు : మండల కేంద్రంలోని మన్మథరావుపేట, జాన్‌పేట, అరుంధతీయవాడ, హరిజనవాడల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, ప్రజలు సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెగనపర్తి కృష్ణారెడ్డి, బుజ్జిరెడ్డి, మురళీరెడ్డి, రవీంద్రరెడ్డి, మల్లి తదితరులు పాల్గొన్నారు.

కోడూరు పంచాయతీలో..

తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయతీ టెంకాయితోపు, నెల్లిమిట్టకండ్రిగ గ్రామాల్లో తోటపల్లిగూడూరు సొసైటీ అధ్యక్షుడు కావల్‌రెడ్డి హరిశ్చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కావల్‌రెడ్డి రంగారెడ్డి, కావల్‌రెడ్డి శ్రీనివాసులురెడ్డి, మారంరెడ్డి బుజ్జిరెడ్డి, ఆగాల శ్రీనివాసులురెడ్డి, వీరబోయిన రమేష్, అశోక్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరులో..

నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్ ఆధ్వర్యంలో తోటపల్లిగూడూరులో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మన్నెం చిరంజీవులగౌడ్, అన్నం హరిప్రసాద్, పాకం ప్రవీణ్, మలిశెట్టి చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు : సూరాయపాళెంలో..



పొదలకూరు : మొగళ్లూరులో..



పొదలకూరు : నల్లపాళెంలో ఈవీఎం నమూనాను చూపుతున్న నాయకులు



కోవూరు : మోడెగుంటలో..



విడవలూరు మండల కేంద్రంలో..



తోటపల్లిగూడూరు : కోడూరు పంచాయతీ టెంకాయతోపు గ్రామంలో..



తోటపల్లిగూడూరు పంచాయతీలో..



మనుబోలులో ప్రచారం చేస్తున్న నాయకులు

మండల పరిధిలో మంత్రి ప్రచారం నేడు

మనుబోలు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు పిడూరుపాళెం, 10 గంటలకు బద్దెవోలు, సాయంత్రం అక్కంపేట, మడమనూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్‌సీపీ నేతలు ఏడెం మల్లికార్జునరెడ్డి, మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

15 మద్యం బాటిళ్ల స్వాధీనం

మనుబోలు : ఎన్నికల నేపథ్యంలో ఎస్సై అజయ్‌కుమార్ హైవేపై తనిఖీలు చేస్తుండగా మండల పరిధిలోని వీరంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గురువారం ఓ వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తుండడంతో అదుపులోకి తీసుకున్నారు. మడమనూరు గ్రామానికి చెందిన పన్నెం నరసయ్య నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

పింఛన్ కోసం అష్టకష్టాలు



పింఛన్ కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు

పొదలకూరు : మండల పరిధిలో పింఛన్ కోసం వృద్ధులు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. మండలంలో 10,232 మంది వివిధ రకాల పింఛన్లను పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వారి పింఛన్ సొమ్మును బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడంతో గురువారం పట్టణంలోని బ్యాంకులు కిక్కిరిశాయి. అయితే చాలామంది ఖాతాల్లో సాంకేతిక కారణాల వల్ల నగదు జమ కాలేదని తెలిసింది. ఎండ వేడిమికి తట్టుకోలేక చాలా మంది వృద్ధులు చెట్లనీడలో సేద తీరారు. కొందరైతే సహాయకులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.